ఎడిటోరియల్ డైరెక్టర్: విద్యాసాగర్ కాసోజు, సాగర్ బిజిలి

www.vasthavadarpanam.com

# వాస్తవ దర్పణం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: ఎండి. జక్రియా

సంపుటి : 12 | సంచిక: 337 | శుక్రవారం 30.01.2026 |

జిల్లాల వారీగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.

WANTED



తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వాస్తవ దర్పణం దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,మండల రిపోర్టర్లును ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

93 91 92 61 19



# గద్దెనెక్కిన సమ్మక్క

- ఉద్విఘ్నభరిత వాతావరణంలో తల్లి రాక
- మేడారంలో కొలువుదీరిన వన దేవత
- చిలుకలగుట్ట నుంచి గద్దెల భక్తుల ఎదుర్కోలు
- దారి పొడవునా పసుపు, కుంకుమలతో ముగ్గులు
- తుపాకీ కాల్పులతో తల్లి సమ్మకకు స్వాగతం
- మేడారం గద్దెలపై నలుగురు వన దేవతలు
- స్వాగతం పలికిన మంత్రులు, అధికారులు
- యాట బలులు, ఎదురుకోళ్లు, ఒడి బియ్యం మొకులు
- ఆదివాసీల నృత్యాలు, శివసత్తుల పూనకాలు
- నేడు భారీగా మొకులు చెల్లించనున్న భక్తులు

4

## ఓన్లీ యాక్టింగ్.. నో యాక్షన్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే..
- ఆ పార్టీల విధానాలను ప్రజలు గ్రహించాలి
- మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తం
- అందుకే భయపడి బీజేపీ మీద విమర్శలు
- పబ్లిసిటీ కోసమే సర్కార్ సిట్ నోటీసులు
- ఫోన్ ట్యాపింగ్ కొనసాగిస్తున్న కాంగ్రెస్
- కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- బీజేపీ చీఫ్ రామచందర్ రావు డిమాండ్

3



పబ్లిసిటీ కోసమే సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓన్లీ యాక్టింగ్.. నో యాక్షన్ అని రేవంత్ సర్కార్పై బీజేపీ చీఫ్ నిప్పులు చెరిగారు.



# కేసీఆర్ కు సిట్ నోటీస్

## నేడు విచారణకు రావాలని పిలుపు

- నందినగర్ నివాసానికి వెళ్లి నోటీస్ అందజేత
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వివరణ ఇవ్వాలన్న సిట్
- ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు రాలేనన్న కేసీఆర్
- బీఆర్ఎస్ అధినేత కోరిక మేరకు సమయమిచ్చిన సిట్
- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కీలక మలుపు!
- కేసీఆర్‌కు సిట్ నోటీసుపై భగ్గుమన్న బీఆర్ ఎస్
- రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళనలు

3

రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే బీఆర్ఎస్ ముఖ్య నేతలను సిట్ విచారించింది. హరీష్, కేటీఆర్, సంతోష్ విచారణ చేసిన సిట్ ఇప్పుడు నేరుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారించేందుకు సిద్ధమవుతోంది. గురువారం నోటీసులు జారీ చేసి... ముందుగా శుక్రవారం విచారణ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది.


# కులగణనపై బీజేపీ కుట్ర

- బీసీలు, వెనుకబడిన అగ్రకులాలకు అన్యాయం
- అదర్స్ అని పెడితే వారిని ఏ కులంగా భావించాలి?
- దేశంలో 4 వేల కులాలకుపైగా ఉన్నయి
- 2021 లోనే జాతీయ జనగణన చేయాల్సి ఉండె
- కులగణనకు బీజేపీ ముందుకు రావడం ఆశ్చర్యం
- 56 శాతం ఉన్న బీసీల విషయంలో గందరగోళం
- రాష్ట్రంలో కులాలు, ఉపకులాల నివేదిక సిద్ధం చేస్తం
- అందరి అభిప్రాయాలు తీసుకొని ముందుకు పోతం
- ప్రతి కులం హక్కులు సాధించుకునేలా కృషి చేస్తం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశంలో సమగ్ర చర్చ
- ఎన్నికలు ఉన్నందునే కేసీఆర్‌కు నోటీసులు అని స్పష్టం

2

కుల గణన విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రజలను మోసం చేస్తున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణన, కులగణన పై ఎక్సర్ సైజ్ జరుగుతోంది. నిజానికి పదేళ్ల కు ఒకసారి జనగణన చేయాలి. 2021 లో జనగణన చేయాల్సి ఉండే. కానీ కోవిడ్ కారణంగా జనగణన చేయలేదు. ఐతే కులగణన పై అన్ని రాష్ట్రాల్లో డిమాండ్ రావటంతో కేంద్రం అందుకు అంగీకరించింది.






# డేంజర్ జోన్‌లో మేడిగడ్డ

- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం హెచ్చరిక
- కేటగిరి -1 ప్రమాదకర డ్యామ్‌గా గుర్తింపు
- పోస్ట్ మాన్సూన్ తనిఖీల్లో లోపాలు బట్టబయలు
- సీకెంట్ పైల్స్ వేయడంలో నిబంధనలు పాటించలే
- పని పూర్తయిన తర్వాత కాఫర్ డ్యాంను తీయలే
- బ్యారేజీ పూర్తి కాకముందే పూర్తయినట్టు ధ్రువీకరణ
- సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లోనూ భారీగా సీపేజీలు

2



# డేంజర్ జోన్‌లో మేడిగడ్డ

- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం హెచ్చరిక
- కేటగిరి -1 ప్రమాదకర డ్యామ్‌గా గుర్తింపు
- పోస్ట్ మాన్సూన్ తనిఖీల్లో లోపాలు బట్టబయలు
- సీకెంట్ పైల్స్ వేయడంలో నిబంధనలు పాటించలే
- పని పూర్తయిన తర్వాత కాఫర్ డ్యాంను తీయలే
- బ్యారేజీ పూర్తి కాకముందే పూర్తయినట్టు ధ్రువీకరణ
- సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లోనూ భారీగా సీపేజీలు

**వాస్తవ దర్పణం, జనవరి 29 (స్టేట్ బ్యూరో్ హైదరాబాద్) :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ బ్యారేజ్ కు కేంద్రం రెడ్ అలర్ట్ ప్రకటించింది. కేటగిరి 1 మాదకర డ్యామ్ గా మేడిగడ్డను గుర్తించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గుర్తించిన మూడు అత్యంత సమస్యాత్మక ప్రాజెక్టులలో మేడిగడ్డ ఒకటిగా నిలిచింది. గతేడాది నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తీవ్ర లోపాలను గుర్తించింది. ఈ మేరకు మేడిగడ్డ బ్యారేజ్ లోపాలను పరిష్కరించకపోతే ప్రమాదమని హెచ్చరికలు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజ్కు కేంద్రం తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. కేటగిరి 1 ప్రమాదకర డ్యామ్ గా మేడిగడ్డ గుర్తించింది. గతేడాది వర్షాకాలంలో తనిఖీల్లో ప్రాజెక్టులో లోపాలు ఉన్నట్లు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గుర్తించింది. ఈ క్రమంలో మేడిగడ్డ లోపాలు పరిష్కరించకపోతే ప్రమాదమని హెచ్చరికలు జారీ చేసింది. మేడిగడ్డ భద్రతపై తక్షణ చర్యలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు నివారణ చర్యలు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేసింది. తాజాగా లోక్సభలో డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికను విడుదల చేసిన నేపథ్యంలో ఈ అంశాలను పొందుపరిచింది. దేశంలో డ్యామ్ ల భద్రతపై అడిగిన ప్రశ్నకు ఈమేరకు లిఖితపూర్వక సమాధానంలో కేంద్రం ఈ విషయాన్ని పేర్కొంది. టీడీపీ ఎంపీలు లక్ష్మీ నారాయణ, బైరెడ్డి శబరిలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్భూషణ్ చౌదరి సమాధానం ఇచ్చారు. గతేడాది తనిఖీల్లో మేడిగడ్డ బ్యారేజ్ కు సంబంధించి పలు అంశాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. డ్యామ్ భద్రతకు సంబంధించిన కొన్ని లోపాలను గుర్తించినట్లు స్పష్టం చేశారు. ఉత్తర్ ప్రదేశ్ లోని లోయర్ ఖజూరీ డ్యామ్ అలాగే జార్ఖండ్ లోని బొకారో బ్యారేజ్ లను కేంద్ర ప్రభుత్వం తన DRIPII పథకం ద్వారా పునరావాస పనుల్లో చేర్చింది. అయితే మేడిగడ్డ విషయంలో మాత్రం తక్షణ రక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యతను తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు తక్షణ చర్యలు అవసరమని కేంద్రం తన నివేదికలో స్పష్టం చేసింది. ఇక దేశవ్యాప్తంగా 50 సంవత్సరాలు పైబడిన డ్యామ్ లు 1,681 ఉన్నాయని, డ్యామ్ సేఫ్టీ యాక్ట్2021 ప్రకారం వీటిపై రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించింది.

# కులగణనపై బీజేపీ కుట్ర

- బీసీలు, వెనుకబడిన అగ్రకులాలకు అన్యాయం
- అదర్స్ అని పెడితే వారిని ఏ కులంగా భావించాలి?
- దేశంలో 4 వేల కులాలకుపైగా ఉన్నయి
- 2021 లోనే జాతీయ జనగణన చేయాల్సి ఉండె
- కులగణనకు బీజేపీ ముందుకు రావడం ఆశ్చర్యం
- 56 శాతం ఉన్న బీసీల విషయంలో గందరగోళం
- రాష్ట్రంలో కులాలు, ఉపకులాల నివేదిక సిద్ధం చేస్తం
- అందరి అభిప్రాయాలు తీసుకొని ముందుకు పోతం
- ప్రతి కులం హక్కులు సాధించుకునేలా కృషి చేస్తం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశంలో సమగ్ర చర్చ
- ఎన్నికలు ఉన్నందునే కేసీఆర్‌కు నోటీసులు అని స్పష్టం





**వాస్తవ దర్పణం, జనవరి 29 ( స్టేట్ బ్యూరో హైదరాబాద్) :**

కుల గణన విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రజలను మోసం చేస్తున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణన, కులగణన పై ఎక్సర్ సైజ్ జరుగుతోంది. నిజానికి పదేళ్ల కు ఒకసారి జనగణన చేయాలి. 2021 లో జనగణన చేయాల్సి ఉండే. కానీ కోవిడ్ కారణంగా జనగణన చేయలేదు. ఐతే కులగణన పై అన్ని రాష్ట్రాల్లో డిమాండ్ రావటంతో కేంద్రం అందుకు అంగీకరించింది. నిజానికి కులగణన చేయాలన్న బుద్ధి బీజేపీ రావటం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. జనగణన చేసినప్పుడే ఏ వర్గం ఎంత ఉంది? వారికి బడ్జెట్, ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయన్నది తెలుస్తుంది. కులగణనకు కేంద్రం ముందుకు రావటంతో సంతోషించాం. కానీ ఎప్పుడైతే డాక్యుమెంట్ విడుదల చేశారో అప్పుడే వాళ్ల బుద్ధి బయట పడింది అని మండి పడ్డారు. ఎస్సీ, ఎస్టీ ల కాలం పెట్టారు. ఓబీసీ లేకుండా కులం అనే కాలం మాత్రమే డాక్యుమెంట్ లో పెట్టారు. దీని ద్వారా భారతీయ జనతా పార్టీ... భారత ప్రజలను మోసం చేస్తోంది. కులాల విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కులాలను పిలుస్తారు. నన్నే తీసుకుంటే నేను వెలమ. తెలంగాణలో ఓసీ, మహారాష్ట్రలో ఎస్సీ, ఏపీ లో బీసీని. చిన్న సంఖ్యలో ఉన్న కులానికే ఇన్ని వైరుధ్యాలు ఉన్నాయి. మరి 56 శాతం ఉన్న బీసీల విషయంలో ఎంత గందరగోళం ఉంటుందో ఆలోచించాలి. గతంలో అగ్రకులాల్లో పేదలకు రిజర్వేషన్లు ఇచ్చారు. వాళ్లు ఏ కేటగిరీలో వస్తారో చెప్పలేదు. ఇవ్వాళ మన రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని కమ్యూనిటీల వాళ్లు వచ్చారు. మనం ఇచ్చే అభిప్రాయం రిజర్వేషన్ల విషయంలో కేంద్రానికి సూచికలా ఉండాలి అని సూచించారు. బీజేపీ కులగణన విషయంలో ఇచ్చిన మాట తప్పినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల్లో ఈ అంశంపై చర్చ జరుగుతోంది. తెలంగాణ నుంచి మన అభిప్రాయం కూడా ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాం అని చెప్పారు.

**నివేదిక తయారు చేస్తం**

తెలంగాణలో ఉన్న కులాలు, వాటి ఉపకులాల నివేదిక జాగృతి సిద్ధం చేస్తుంది. నిజానికి ఈ పని ప్రభుత్వమే చేయాలి. కానీ వాళ్లకు చిత్తశుద్ధి లేదు. అందుకే మేము అందరినీ ఒపీనియన్స్ తీసుకోవాలని నిర్ణయించాం. తెలంగాణ థింక్స్, ఇండియా ఫాలోస్ నెక్స్ట్ అనే విధంగా మనం ఉంటాం. కులగణన విషయంలోనూ మనం అదే విధంగా నివేదికను కేంద్రానికి ఇద్దాం అని కవిత చెప్పారు. ప్రతి కులానికి అన్ని హక్కులు సాధించుకునేలా ప్రయత్నం చేద్దాం. ఇలాంటి అంశంలో రాజకీయ పార్టీల పాత్ర కీలక. కచ్చితంగా ఈ అంశంపై ప్రతి పార్టీకి ఒక స్టాండ్ ఉండాలి. కానీ బీఆర్ఎస్ మాత్రం ఈ విషయంలో ఏమీ మాట్లాడటం లేదు. కాంగ్రెస్ పరిస్థితి అంతే. బీజేపీయే డాక్యుమెంట్ విడుదల చేసింది. కనుక వాళ్లు ఆ డాక్యుమెంట్ గా మద్దతుగా మాట్లాడుతున్నారు. కానీ అన్ని పార్టీలు కూడా తమ స్టాండ్ ఏంటో చెప్పాల్సిందే. కులగణనకు సంబంధించి జరుగుతున్న కుట్ర విషయంలో మనం ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టుకున్నాం. కులగణన అంటే అందులో ప్రతి వర్గం ఉండాలి. జనాభా లెక్క అంటే అందరం అందులో ఉండాలని కోరుకుంటాం. బీసీలను, ఓసీలను, ఎంబీసీలను అందరినీ కూడా కచ్చితంగా గుర్తించాలి. జనాభా గణన పదేళ్లకొకసారి మాత్రమే జరుగుతుంది. 2021 లో జరగాల్సి ఉన్నప్పటికీ కోవిడ్ కారణంగా జరగలేదు. ఐతే ఈసారి అన్ని కులాలను లెక్కిస్తామని బీజేపీ చెబితే ఎంతో సంతోషపడ్డాను. కానీ వాళ్లు అసలు అదర్స్ అని మాత్రమే డాక్యుమెంట్ లో పెట్టారు. దీని కారణంగా మళ్లీ ఎంబీసీ, డీఎన్టీ, ఓబీసీ కులాలకు సర్టిఫికెట్లు రాని పరిస్థితి ఉంటుంది. కులగణన అంటే కులం కేటగిరీ తో పాటు సబ్ కేటగిరీ కూడా ఉండాలి. అప్పుడు మాత్రమే ప్రతి ఒక్క కులాన్ని గౌరవించినట్లు అవుతుంది. కానీ గెజిట్ ఇచ్చిన తర్వాత మేము క్షుణ్ణంగా పరిశీలించాం. కులగణనంలో బీజేపీ తీవ్రమైన కుట్ర చేస్తోంది అని నిప్పులు చెరిగారు. ఎస్సీ, ఎస్టీల విషయంలో రాజ్యాంగ రక్షణ ఉండటంతో వారికి అన్యాయం జరగటం లేదు. కానీ బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాలు రక్షణ లేకుండా పోయారు. ఈ దేశంలో 4 వేల కులాలు ఉన్నాయి. అదర్స్ అని ఆప్షన్ పెడితే వారిని ఏ కులంగా భావించాలి. అన్ని కులాలను మీరు ఒకటే విధంగా పెడితే ఏ విధంగా లెక్క తేలుతుంది. 2011 లో రూ. 4500 కోట్ల తో కాంగ్రెస్ జనగణనలో ఏ తప్పు చేసిందో బీజేపీ కూడా అదే చేస్తోంది. 11 వేల కోట్లు పెట్టి చేపట్టబోయే జనగణనలో బీసీలను మోసం చేసే కుట్ర జరుగుతోంది. ఫస్ట్ రికాగ్నైజేషన్, తర్వాత రిజర్వేషన్ అని మేము అంటున్నాం. ముందు మమ్మల్ని గుర్తిస్తేనే కదా? మాకు రిజర్వేషన్లు ఇచ్చేది? మమ్మల్ని గుర్తించటమే లేదంటే మేమంటే మీకు లెక్కలేనట్లే? ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత కులగణన చేయటం సాధ్యం కాదా? పద్మశాలి కులాన్నే తీసుకుంటే అందులో 23 ఉపకులాలు ఉన్నాయి. అన్ని రాస్తే ఎక్కువ రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. అదే విధంగా మిగతా అన్ని కులాల్లో కూడా ఉపకులాలు ఉంటాయి. అంటే కేవలం కులాల పేర్లతో పంచాయితీ పెట్టి ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తున్నారు. ఐతే మొదటి ఫేజ్ లో ఇండ్ల సర్వే చేస్తున్నారు. ఆ తర్వాత ఏడాదికి కులగణన చేస్తారు. ఈ ఏడాది లో మనం పోరాటం చేస్తేనే ఓబీసీ, బీసీ, ఈబీసీ కాలం యాడ్ అవుతుంది. మనం ఇప్పుడు పోరాటం చేయకపోతే మళ్లీ పదేళ్లు మనకు సర్టిఫికెట్లు రావు. ఇది ఒక్కరి మీద కాదు అందరి మీద జరుగుతున్న కుట్ర. ఈ విషయాన్ని ముందుగా గ్రహించి జాగృతి తరపున ప్రజలను జాగృతం చేస్తున్నాం. జరుగుతున్న కుట్రను గమనించాలని నేను చేతులు జోడించి తెలంగాణ సమాజాన్ని కోరుతున్నా. ఈ అంశాన్ని మనం ఎక్కడ ఉన్న సరే చర్చకు పెట్టాలి అని సూచించారు.

**ఎజెండాగా..**

`ముఖ్యంగా ఇది రాజకీయ అజెండా అయినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలు భయపడుతాయి. మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల్లో దీన్నే ఎజెండా చేద్దాం. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా చెబుతున్నా.. డేటా అనేది మనకు గౌరవం. ఆ గౌరవాన్ని మనకు లేకుండా చేస్తున్న కుట్రను మనం గుర్తించాలి. కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదు. ప్రజలకు అన్యాయం జరిగితే ఈ పార్టీలు ఎందుకు మాట్లాడటం లేదు. ఇది అన్యాయమని తెలిసి కూడా తెలియనట్లు నటిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నా? మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడకుండా పార్టీలు దాన్ని మర్చిపోయేలా చేస్తున్నాయి. అటు ఎస్ఆర్సీ తెచ్చి మైనార్టీలు ఓట్లు వేయకుండా చేస్తున్నారు. కులగణనన విషయంలో మైనార్టీలు భయపడుతున్నారు. వారు ఏ మతమైన సరే వారి మనం అండగా ఉండాలి.

జనాభా గణన ద్వారా అన్ని వర్గాలకు వారి జనాభాకు అనుగుణంగా అవకాశాలు రావాలి. అందుకే జాగృతి తరపున మేము ముందుకు వచ్చి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాం. భవిష్యత్ లో మరిన్ని పోరాటాలు చేద్దాం. ఈ సమావేశం సక్సెస్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు` అని పేర్కొన్నారు.

**ఎన్నికలు ఉన్నందునే..**

`ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రభుత్వం సీరియస్ గా లేదు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణను పూర్తి చేసి కేసును కంక్లూడ్ చేయాలి. కానీ ప్రభుత్వం ఉద్దేశం ఏంటో ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఉంది. ఫోన్ ట్యాపింగ్ అనేది కచ్చితంగా చాలా బాధాకరమైన అంశం. కానీ దాని పర్యవసానాలను నేరస్తులు ఎదుర్కొంటారా లేదా అన్నది వేచి చూడాలి` అని కవిత అభిప్రాయపడ్డారు.

# కోట్లాది మంది ఆరాధ్యుడు కేసీఆర్

- ఆయనను టచ్ చేస్తే
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్టే
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్
- స్వరాష్ట్రాన్ని సాకారం చేసి అన్నింటా బాగు చేసిండు
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటు హెచ్చరిక



**వాస్తవ దర్పణం, జనవరి 29 (స్టేట్ బ్యూరో్ హైదరాబాద్) :**

తెలంగాణలో ఇప్పుడు కేసీఆర్ కు నోటీసుల వ్యవహారం సంచలనంగా మారింది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ పై సిట్ విచారణ చేస్తోంది. పలువురు రాజకీయ ప్రముఖులతో పాటుగా ఆ సమయంలో కీలక హోదాల్లో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను విచారణ చేసింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ ను సిట్ విచారించి వారి నుంచి సమాచారం సేకరణ చేసింది. కాగా.. ఇప్పుడు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వటం పైన బీఆర్ఎస్ నేతలు మండి పడుతున్నారు. సీఎం రేవంత్ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసింది. రేపు (శుక్రవారం) మధ్యాహ్నం 3 గంటలకు విచారణ సమయంగా నిర్దేశించింది. పోలీసు స్టేషన్ కు అవసరం లేదని.. ఎక్కడైనా విచారణ స్థలం ఖరారు చేస్తే అక్కడికే వస్తామని సిట్ టీం సమాచారం పంపింది. ఇప్పడు సిట్ సూచన పైన కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే, కేసీఆర్ కు నోటీసుల పై మాజీ మంత్రి హరీష్ సీరియస్ అయ్యారు. కోట్లాది మంది ప్రజల ఆరాధ్యుడైన కేసీఆర్పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని వ్యాఖ్యానించారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని మాజీ మంత్రి హరీశ్ రావు కొనియాడారు.

# శుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

- ప్రజలకు మంచి వాతావరణాన్నిఅందించేందుకు కృషి
- వేగంగా అభివృద్ధి చెందుతున్నరాష్ట్రం తెలంగాణ
- ఐటీ, లైఫ్ సైన్సెస్, ఆవిష్కరణల కేంద్రం హైదరాబాద్
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యంతో ముందుకు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- "గాలి నాణ్యత సూచీ, నిర్వహణ" పై సదస్సు

**వాస్తవ దర్పణం, జనవరి 29 (స్టేట్ బ్యూరో్ హైదరాబాద్) :**

పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అందుకే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందని, హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గం ముందుకు వెళుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లో "గాలి నాణ్యత సూచీ మరియు గాలి నాణ్యత నిర్వహణ" అంశంపై ఏర్పాటు చేసిన సదస్సుకు డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సు యొక్క స్పష్టమైన, ఉన్నత లక్ష్యం 'ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం స్వచ్ఛమైన గాలి' అని అన్నారు. నేడు తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటని, హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగిందని, ఈ అభివృద్ధి మనకు గర్వకారణమని అన్నారు. అదే సమయంలో ఇది మనపై బాధ్యతను కూడా మోపుతుందని చెప్పారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను ఎదురెదురుగా నిలబెట్టలేమని అవి చేతులు కలిపి ముందుకు నడవాలని అభిప్రాయపడ్డారు.

*3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యం

సుస్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం చెప్పారు. అదే సమయంలో జలాశయాల పునరుద్ధరణ, సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపై కూడా తమ ప్రభుత్వం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. ఎందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతి కాదు, అది కేవలం ఆలస్యమైన నష్టం మాత్రమే అని వివరించారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు, అది ప్రజారోగ్య సూచీ, అది ఉత్పాదకత సూచీ, ఆర్థిక సూచీ కూడా పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణులను సదస్సు ఒక వేదికపైకి తీసుకొచ్చిందని, వారి అనుభవం,



డేటా, ఆవిష్కరణలు మార్గదర్శకంగా నిలుస్తాయని భట్టి విక్రమార్క అన్నారు. జ్ఞానాన్ని విధానంగా మార్చుదాం, విధానాన్ని చర్యగా మార్చుదాం, చర్యను ఫలితంగా మార్చుదామని పిలుపునిచ్చారు. ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణలు, శుభ్రమైన గాలి కలిసి ముందుకు సాగే తెలంగాణను నిర్మిద్దామని అన్నారు. అదే మన నిజమైన వారసత్వం అని పేర్కొన్నారు.

# కేసీఆర్ కు సిట్ నోటీస్

- నేడు విచారణకు రావాలని పిలుపు
- నందినగర్ నివాసానికి వెళ్లి నోటీస్ అందజేత
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వివరణ ఇవ్వాలన్న సిట్
- ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు రాలేనన్న కేసీఆర్
- బీఆర్ఎస్ అధినేత కోరిక మేరకు సమయమిచ్చిన సిట్
- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కీలక మలుపు!
- కేసీఆర్‌కు సిట్ నోటీసుపై భగ్గుమన్న బీఆర్ ఎస్
- రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళనలు

వాస్తవ దర్పణం, జనవరి 29 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :


రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే బీఆర్ఎస్ ముఖ్య నేతలను సిట్ విచారించింది. హరీష్, కేటీఆర్, సంతోష్ విచారణ చేసిన సిట్ ఇప్పుడు నేరుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారించేందుకు సిద్ధమవుతోంది. గురువారం నోటీసులు జారీ చేసి... ముందుగా శుక్రవారం విచారణ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. కాగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు విచారణకు రాలేనని సిట్కు కేసీఆర్ కోరగా ఆ మేరకు సమయం ఇచ్చింది. రాజకీయంగా సంచలనాలకు కారణమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకొనే అవకాశం కనిపిస్తోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాజకీయ ప్రముఖులు.. ఇతర రంగాలకు చెందిన వారి ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయనే వ్యవహారం పై సిట్ విచారణ చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు హరీష్, కేటీఆర్ ను సిట్ సుదీర్ఘంగా విచారించింది. అవసరం అయితే మరోసారి విచారణకు పిలుస్తామని స్పష్టం చేసింది. అదే విధంగా కేసీఆర్ హయాంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఐఏఎస్.. ఐపీఎస్ అధికారుల నుంచి సిట్ స్టేట్మెంట్స్ తీసుకుంది. వారి నుంచి సేకరించిన సమాచారం మేరకు విచారణ ముందుకు తీసుకెళ్తున్నారు. కాగా, ఇప్పుడు ఈ కేసులో మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇచ్చింది. కేసీఆర్ కోరితే ఫాం హౌస్లో విచారణ చేయాలా... లేక, విచారణ కార్యాలయంలోనే నిర్వహించాలా అనేది అధికారులు నిర్ణయించనున్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాల పైన ఏర్పాటు చేసిన కమీషన్ ఎదుట హాజరైన కేసీఆర్ తన వివరణ ఇచ్చారు. ఆ తరువాత ఈ కేసును సీఎం రేవంత్ సీబీఐకు అప్పగించారు. ఇక.. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ చేస్తున్న సిట్ మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వటంతో తదుపరి కార్యాచరణ పైన ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడదలై.. రాజకీయంగా ఎన్నికల పైన పార్టీ నేతలు ఫోకస్ చేశారు. ఈ సమయంలో వరుసగా బీఆర్ఎస్ నేతలు కేసుల్లో విచారణకు హాజరు అవ్వటం ఆ పార్టీలో చర్చగా మారింది. ఇక.. నోటీసులు అందిన తరువాత కేసీఆర్ స్పందన ఏంటనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది.

### పోలీసు స్టేషన్‌కు రానక్కర లేదు

అయితే కేసీఆర్ వయసు 65 ఏళ్లు పైబడి ఉన్నందున.. ఆయన పోలీసు స్టేషన్కు రావాల్సిన అవసరం లేదు. విచారణ కోసం ఏదైనా ప్లేస్ను కేసీఆర్ ఎంచుకునే అవకాశం ఉంది. అంటే కేసీఆర్ కోరిన చోటనే సిట్ అధికారులు.విచారణ చేయనున్నారు. ఈ క్రమంలో ఎక్కడికి రావాలో చెప్పాలని నోటీసుల్లో సిట్ అధికారులు కోరారు. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ నెలలో కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్లో 9 మంది అధికారులు ఉన్నారు.

### అసలు కేసు ఇది...?

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, పౌరుల ఫోన్లను నిబంధనలకు విరుద్ధంగా




పర్యవేక్షించారనే ఆరోపణలపై ఈ కేసు సాగుతోంది. ఇంటెలిజెన్స్ విభాగంలోని ఎస్ఐబీ టీం ద్వారా రాజకీయ ప్రయోజనాల కోసం, ఎన్నికల సమయంలో నిధుల తరలింపును గమనించేందుకు సుమారు 1200 మందికి పైగా అక్రమ నిఘా ఉంచినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సాక్ష్యాధారాలను రూపుమాపేందుకు హార్డ్ డిస్క్లను ధ్వంసం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే డీఎస్పీ ప్రణీత్ రావుతో పాటు పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను సిట్ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ విచారణ మాజీ సీఎం కేసీఆర్ సహా కీలక రాజకీయ నేతల చుట్టూ తిరుగుతోంది.

### ఓయూ, తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు సిట్ నోటీసులివ్వడాన్ని బీఆర్ఎస్ తో పాటు.. ఆ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగం బీఆర్ఎస్వీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో విద్యార్థి విభాగం నాయకులు సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఓయూలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మాజీ సీఎం, ఉద్యమ నేత కేసీఆర్కి నోటీసులు ఇవ్వడం అంటే.. తెలంగాణ ప్రజలకు ఇవ్వటమే అని ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నేతలు సిట్పై మండిపడ్డారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయని వ్యక్తి కేసీఆర్.. అలాంటి వ్యక్తిని రాజకీయ లబ్ధి కోసం సిట్ నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. తెలంగాణ భవన్కు చేరుకున్న బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై నిరసన తెలిపారు. భవన్ దగ్గరలోని అగ్రసేన్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వానికి, సీఎంకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### విచారణ కాదు.. ప్రతీకారం : కేటీఆర్

ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని చెప్పారు. ప్రత్యేక ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని కేటీఆర్ ఖండించారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అడ్డగోలు హామీలు... అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే విచారణల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. ప్రభుత్వ పెద్దలు, సిట్ అధికారులు చెబుతున్నట్లు ఫోన్ ట్యాపింగ్ పేరిట జరుగుతున్నది విచారణ కాదన్నారు. ఇది ముమ్మాటికీ అధికార పార్టీ ప్రతీకార చర్య అన్నారు.

### ఎన్నికలు ఉన్నందుకే కేసీఆర్ కు నోటీసులు : జాగృతి అధ్యక్షురాలు కవిత

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బాధాకరమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దాని వెనక ఉన్న వారికి శిక్షపడాల్సిందేనని చెప్పారు. గురువారం జూబ్లీహిల్స్ లోని ఖాజా మెన్షన్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు ఉన్నందునే ప్రభుత్వం సిట్ అధికారులతో కేసీఆర్ కు నోటీసులు ఇప్పించిందన్నారు. ఈ కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా లేదన్నారు. ఈ కేసు విషయంలో ప్రభుత్వం ఉద్దేశం ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. విచారణను వేగవంతం చేసి... త్వరగా కేసును పూర్తి చేయాలని సిట్ అధికారులను కోరారు. అయితే ఫోన్ ట్యాపింగ్ నేరస్తులకు శిక్ష పడుతుందా.? లేదా.? అని వేచి చూడాల్సిందేనన్నారు.

### రాజకీయ దురుద్దేశం లేదు : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా సిట్ అధికారులు మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం వెనక రాజకీయ దురుద్దేశం లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ పారదర్శకంగా సాగుతోందని పునరుద్ఘాటించారు. దర్యాప్తు ప్రక్రియలో భాగంగా అవసరమైతే ఎవరికైనా నోటీసులు ఇచ్చే అధికారం సిట్కు ఉందన్నారు. గురువారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యమ నాయకుడిగా మాజీ సీఎం కేసీఆర్ అంటే తమకు గౌరవం ఉందని చెప్పరు. అయితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన ట్యాపింగ్ ఉదంతంలో ఎవరెవరి భాగస్వామ్యం ఉందనేది నిగ్గు తేలాల్సి ఉందన్నారు. అధికారుల ప్రమేయం మాత్రమే కాకుండా అప్పటి సీఎం, మంత్రుల ఆదేశాలు లేకుండా ఇంతటి భారీ స్థాయి ఉల్లంఘనలు జరగవని ఆయన అభిప్రాయపడ్డారు. సిట్ దర్యాప్తు పూర్తి స్థాయిలో జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన చెప్పారు. ఇది కేవలం చట్టపరమైన ప్రక్రియ అని, బాధ్యులెవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని వెల్లడించారు. కాగా ఈ కేసులో సిట్ అధికారులు కీలక అధికారుల అరెస్టులు, వాంగ్మూలాలు సేకరించిన నేపథ్యంలో.. విచారణ వేగవంతమై తర్వాత ఎవరికి నోటీసులు అందబోతున్నాయనే అంశం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.

### సిట్ ముందు కేసీఆర్ నిజాలే చెప్పాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో విచారణకు హాజరవుతున్న మాజీ సీఎం కేసీఆర్... సిట్ అధికారుల ముందు నిజాలే చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేసీఆర్ వయసు ఆధారంగా ఆయనకు సిట్ అధికారులు గౌరవం ఇస్తారని చెప్పారు. కేసీఆర్ కూడా చట్టానికి సహకరించాల్సిందేనన్నారు. సిట్ అధికారులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని తప్పుబడుతోన్నబీఆర్ఎస్ నేతలపై ఆయన ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గురువారం వేములవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్తో తన రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టారన్నారు. ఆయనకు నోటీసులు ఇచ్చే అధికారం సిట్కు ఉందన్న ఆయన.. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో వచ్చిన విషయాల ఆధారంగా కేసీఆర్కు అధికారులు నోటీసులు ఇచ్చారని తాము భావిస్తున్నామని చెప్పారు. కేసీఆర్కు నోటీసులు ఇస్తే హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు అందరూ ఎందుకు గగ్గోలు పెడుతున్నారో తెలియడం లేదన్నారు. కేసీఆర్కు నోటీసులు ఇస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్లుగా హరీష్ రావు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రాష్ట్ర ఆత్మగౌరవం తెలంగాణ అమర వీరుల త్యాగాల్లో ఉంటుందని చెప్పారు... ఈ విషయాన్ని హరీష్ రావు తెలుసుకోవాలని సూచించారు. గతంలో అనేక మంది సీఎంలు, మాజీ సీఎంలు విచారణలకు హాజరయ్యారన్నారు. కానీ కేసీఆర్కు నోటీసులు ఇవ్వగానే ఏదో జరిగిపోతుందని హడావుడి చేస్తున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు.



## రామాలయం సమీపంలో సీసీ కెమెరాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

వాస్తవ దర్పణం సిటీ బ్యూరో:

బీరప్పగడ్డ రామాలయం సమీపంలో సరైన వీధి దీపాలు లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు అక్కడ మద్యం సేవించడం, అసభ్యంగా ప్రవర్తించడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వెంటనే వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఇర్షాద్ ఖాన్, ఈ విషయాన్ని వెంటనే ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో భాగంగా ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.



# ఓన్లీ యాక్టింగ్.. నో యాక్షన్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే..
- ఆ పార్టీల విధానాలను ప్రజలు గ్రహించాలి
- మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తం
- అందుకే భయపడి బీజేపీ మీద విమర్శలు
- పబ్లిసిటీ కోసమే సర్కార్ సిట్ నోటీసులు
- ఫోన్ ట్యాపింగ్ కొనసాగిస్తున్న కాంగ్రెస్
- కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- బీజేపీ చీఫ్ రామచందర్ రావు డిమాండ్

వాస్తవ దర్పణం, జనవరి 29 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :

పబ్లిసిటీ కోసమే సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓన్లీ యాక్టింగ్.. నో యాక్షన్ అని రేవంత్ సర్కార్పై బీజేపీ చీఫ్ నిప్పులు చెరిగారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. గత రెండేండ్ల నుంచి రాష్ట్రంలో



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానికొకటి దూషించుకుంటున్నాయి. కాంగ్రెసోళ్లు కరప్షన్ చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది, కాంగ్రెసేమో మేం చేసిందేమీ లేదు.. మీరు తెచ్చిన పాలసీలను ముందుకు తీసుకుపోతున్నామని చెబుతుంది. అయితే ఈ రెండు పార్టీల ఆలోచన విధానాలు, నిర్ణయాలు ఒకే మాదిరి ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు గొర్రెల పంపిణీలో స్కాం జరిగిందని విన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపడం లేదు. ఈ ప్రభుత్వంలోనూ స్కాం కొనసాగుతోంది. సింగరేణిలో బీఆర్ఎస్ హయాంలోనూ అవినీతి జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా కుంభకోణాలకు పాల్పడుతుంది. ఎక్కడ కూడా మార్పు లేదు. కేవలం కాంట్రాక్టర్లు, మంత్రి వర్గాలు మారుతున్నాయి. కమిషన్లు పెరుగుతున్నాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

### యాక్షన్ ఏది?

ఇవన్నీ ఒక వైపు అయితే.. ఫోన్ ట్యాపింగ్ మరో అంశం. ఈ కేసు విచారణ ప్రారంభమై రెండేండ్లు అవుతుంది.. నోటీసులే నోటీసులు.. ఇవి తప్ప యాక్షన్ లేదు. నోటీసులు ఇస్తున్నారు పబ్లిసిటీ వస్తుంది. అంతకు మించి ఏం లేదు. నిన్న లిక్కర్ పాలసీ అని బీఆర్ఎస్ నేతలు బయటపెట్టారు. దాని మీద కూడా ప్రభుత్వం స్పందన లేదు.. మీరు అనుసరించిన పాలసీలనే అమలు చేస్తున్నామని చెప్పారు. ధరణి, భూభారతిలోనూ కుంభకోణాలు వెలుగు చూశాయి. ఈ రెండు పార్టీల ఆలోచనలను, విధానాలను తెలంగాణ ప్రజలు గమనించాలి అని రామచందర్ రావు సూచించారు.

### సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వైరీ

సిట్లు, పిట్లు కాదు.. సిట్ పనికిరాదు. కాళేశ్వరం కూడా సీబీఐకి మొత్తం ఇవ్వలేదు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడింది. ఇప్పుడేమో ఆయా కేసుల్లో బీఆర్ఎస్ నేతలను రేవంత్ ప్రభుత్వం కాపాడుతుంది. ఇదంతా క్విడ్ ప్రోకో. 2014 నుంచి నేటి వరకు అప్పటి ప్రభుత్వ పాలసీల, ఇప్పటి ప్రభుత్వ పాలసీల మీద రివ్యూ చేయాల్సిన అవసరం ఉంది. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు.

### భయపడి బీజేపీ మీద నోరు

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీ లేనే లేదు.. అది మతం పార్టీ అని ఒకరు అంటున్నారు. నోటీసుల పేరిట డైవర్షన్ చేస్తూ.. బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పుంజుకుంది. ఇక మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచే అవకాశం ఉందని భావించి.. భయపడి బీజేపీ మీద నోరు పారేసుకుంటున్నారు అని రామచందర్ రావు ధ్వజమెత్తారు.


### ఫోన్ ట్యాపింగ్ కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ను కొనసాగిస్తోంది. తప్పుడు కేసులను బనాయిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే. అవినీతి చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు. యూపీఏ ప్రభుత్వంలో అనేక కుంభకోణాలు జరిగాయి. అదే బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతి రహిత ప్రభుత్వం నడుపుతున్నాం. 5 వేల కోట్లు రికవరీ చేసి చూపించాం. యూపీఏ ప్రభుత్వం తప్పిదాలపై ఈడీ కేసులు పెట్టించి తవ్వుతున్నాం.. రికవరీ చేస్తున్నాం. మీరు ఏం చేశారు. నోటీసులు ఇస్తున్నారు.. అరెస్టులు చేయడం లేదు. కేవలం అధికారుల మీద కసి తీర్చుకుంటున్నారు. ఓన్లీ యాక్టింగ్ తప్ప యాక్షన్ లేదు అని రామచందర్ రావు మండిపడ్డారు.



# గద్దెనెక్కిన సమ్మక్క





**మేడారం వనం సమ్మక నామస్మరణతో మార్మోగింది. అడవంతా జనంతో నిండిపోయింది. ఆదివాసీ జాతరలో అతి ముఖ్యమైన కీలకఘట్టం ఆవిష్కృతమైంది. లక్షలాది మంది భక్తుల పారవశ్యం, గిరిజన యువతుల నృత్యాలు, కోయదొరల డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, హిజ్రాల మొకులు, పోలీసు ఉన్నతాధికారుల తుపాకీ కాల్పుల స్వాగతం, ఎస్పీ సుధీర్రామ్నాథ్ కేకన్ తుపాకీ కాల్పులు, రాష్ట్ర మంత్రి సీతక్కతోపాటు కలెక్టర్ టీఎస్ దివాకర సమ్మక్కకు సాదర స్వాగతం పలికారు. పోలీసుల బందోబస్తు మధ్య... ఆదివాసీ వడ్డెలు వన దేవత సమ్మకను మేడారం గద్దెలపైకి చేర్చారు.**

- ఉద్విఘ్నభరిత వాతావరణంలో తల్లి రాక
- మేడారంలో కొలువుదీరిన వన దేవత
- చిలుకలగుట్ట నుంచి గద్దెల భక్తుల ఎదుర్కోలు
- దారి పొడవునా పసుపు, కుంకుమలతో ముగ్గులు
- తుపాకీ కాల్పులతో తల్లి సమ్మకకు స్వాగతం
- మేడారం గద్దెలపై నలుగురు వన దేవతలు
- స్వాగతం పలికిన మంత్రులు, అధికారులు
- యాట బలులు, ఎదురుకోళ్లు, ఒడి బియ్యం మొకులు
- ఆదివాసీల నృత్యాలు, శివసత్తుల పూనకాలు
- నేడు భారీగా మొకులు చెల్లించనున్న భక్తులు

**వాస్తవ దర్పణం, జనవరి 29 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :**

సమ్మక చిలుకలగుట్ట నుంచి మేడారం గద్దెలపైకి చేరకున్నది. నమో సమ్మక.., జై సమ్మక.. జైజై సమ్మెక్క అంటూ భక్తులు మొకులు సమర్పించారు. గిరిజన జాతరలో ఈ పతాక ఘట్టాన్ని చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. సమ్మక ఉండే చిలకలగుట్ట జనంతో కిటకిటలాడింది. అకడి నుంచి మేడారం వరకు కిలోమీటరున్నర దారికి ఇరువైపులా జనంతో నిండిపోయింది. చిలుకలగుట్ట నుంచి మేడారానికి సమ్మకను తీసుకొచ్చే గిరిజన జాతర ప్రధాన ఘట్టం గురువారం సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉద్విగ్న క్షణాల నడుమ కొనసాగింది.

### ఉప్పొంగిన భక్తి పారవశ్యం

వన దేవత సమ్మకను మేడారం గద్దెలపై కి చేర్చే ప్రక్రియ గురువారం ఉదయమే మొదలైంది. సమ్మక వడ్డెలు ఉదయం మేడారం సమీపంలోని చిలకలగుట్ట అడవి లోకి వెళ్లి వనం(వెదురు కర్రలు) తెచ్చి గద్దె లపై ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలోని సమ్మక పూజా మందిరం నుంచి అడేరాలు( కొత్త కుండలు)ను తెచ్చి గద్దెలపైకి చేర్చారు. అనంతరం కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మకను గద్దెపైకి తెచ్చేందుకు వడ్డెల బృందం సాయంత్రం 4 గంటలకు చిలుకల గుట్టపైకి బయలుదేరారు. అప్పటికే చిలుక లగుట్ట ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపో యింది. దారి పొడవునా పసుపు, కుంకుమల ముగ్గులు వేసి సమ్మక రాక కోసం భక్తులంతా కన్నార్పకుండా చిలకలగుట్ట పైకి చూస్తుండి పోయారు. కుంకుమ భరణి రూపంలో ఉన్న అడవితల్లిని చేతపట్టుకున్న మరుక్షణమే సమ్మక ప్రధాన పూజారి కొకెర క్రిష్ణయ్య తన్మయత్వంతో ఒక ఉదుటున చిలుకలగుట్ట దిగారు. మిగిలిన వడ్డెలు క్రిష్ణయ్యను తోడొని వచ్చారు.

### గాల్లోకి కాల్పులు

సమ్మక రాకకు సూచనగా ఆ దేవతను ఆహ్వానిస్తూ ప్రభుత్వం తరఫున అధికారిక లాంఛనాల ప్రకారం ఎస్పీ సుధీర్రామ్నాథ్ కేకన్ ఏకే 47 తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపారు. సమ్మక రాకను సూచించే ఈ శబ్దంతో ఒకసారిగా చిలకలగుట్ట ప్రాంతం భక్తిభావంతో ఉప్పొంగిపోయింది. సమ్మక నామస్మరణతో చిలుకల గుట్ట ప్రాంతం మార్మో గింది. ఆదివాసీ యువకుల రక్షణ వలయం, పోలీసు బలగాల నడుమ వడ్డెల బృందం సమ్మక్క రూపంతో మేడారంవైపు బయలు దేరారు. వంద మీటర్లు దాటగానే ఒకసారి, చిలుకలగుట్ట దాటే సమయంలో ములుగు ఎస్పీ మరోమారు తుపాకీ కాల్పులు జరిపి సమ్మకను ఆహ్వానించారు. అకడి నుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆదివాసీ పూజారుల బృందం సమ్మకను మేడారం గద్దెలపైకి తరలించడం మొదలుపెట్టారు. చిలుకలగుట్ట నుంచి మేడారం వరకు ఒకటి న్నర కిలోమీటరు పొడవునా లక్షలాది మంది భక్తులు సమ్మక రాకను చూసి తన్మయత్వం చెందారు. సమ్మకకు ఎదురుగా కోళ్లు, గొర్రెల ను బలిచ్చి మొకులు చెల్లించుకున్నారు. శివస త్తులు పూనకాలతో శివాలు ఊగారు. మొకుల కోసం తెచ్చుకున్న ఒడి బియ్యాన్ని దారిలో సమ్మక రూపంపై వెదజల్లారు. కొందరు భక్తులు ఆ బియ్యాన్ని ఏరుకుని దాచుకున్నారు. సమ్మకను తీసుకొస్తున్న బృందం అకడి నుంచి చెలపెయ్య గుడికి చేరుకున్నది. వన దేవతకు చెలపెయ్య పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేడారం గద్దె లకు బయలుదేరారు.

### భక్తుల తన్మయత్వం

మేడారం గద్దెల ముఖద్వారం వద్ద ఆ ఊరి ఆడబిడ్డలు సమ్మకను తీసుకొస్తున్న పూజారుల కాళ్లు కడిగి స్వాగతం పలికారు. అకడికి చేరుకున్న భక్తులు ఆ అపురూప క్షణాలను చూసి మైమరిచిపోయారు. ఈ ఉద్విగ్న సమయంలో పూజారులు సమ్మకను గద్దెలపైకి చేర్చారు. సమ్మక గద్దెలపైకి వచ్చే సమయంలో ఆవరణలో కరెంటు సరఫరా ను నిలిపివేశారు. సమ్మక గద్దెలపైకి చేరిన తర్వాత కరెంట్ సరఫరా కొనసాగించారు. మొదట మేడారంవాసులు, జిల్లా అధికారులు మొకులు చెల్లించుకున్నారు. నలుగురు వన దేవతలు.. సమ్మక, సారలమ్మ, గోవిందరా జులు, పగిడిద్దరాజులు గద్దెలపైకి చేరడంతో మొకులు సమర్పించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం అర్ధరాత్రి వరకు మేడారం గద్దెల ప్రాంతంలో భారీగా వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. సమ్మక గద్దెల పైకి చేరే రోజు కావడంతో గురువారం ఒక రోజే ఏకంగా 30 లక్షల మంది మేడారానికి తరలివచ్చారు. మేడారం అటవీ ప్రాంతం ఎకడ చూసినా జనంతోనే నిండిపోయింది. శుక్రవారం సైతం భారీగా వచ్చే భక్తులతో మేడారం ప్రాంతం కికిరిసిపోనుంది. గద్దెల పై వన దేవతలను దర్శించుకునేందుకు భక్తు లకు సగటున గంటన్నర నుంచి 2గంటల సమయం పడుతున్నది. సమ్మక గద్దెలపైకి వచ్చిన తర్వాత నుంచి భారీగా భక్తులు తమ ఇళ్లకు బయలుదేరారు. తిరుగుప్రయాణం తో రోడ్లన్నీ వాహనాల బారులతో నిండిపో యాయి.









## నెరవేరిన కోరిక:రామంతాపూర్‌కు పోలీస్ స్టేషన్

- రామంతాపూర్ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు.

**వాస్తవ దర్పణం సిటీ బ్యూరో:**

రామంతాపూర్‌లో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడంతో ప్రజలకు మరింత భద్రత, సత్వర న్యాయం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రామంతాపూర్ పోలీస్ స్టేషన్ ప్రారంభంతో శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని, ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రాంత అభివృద్ధి, ప్రజల భద్రతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.





## మంత్రి కొండ సురేఖతో కలిసి సుదర్శనం దశదిన కర్మలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**వాస్తవ దర్పణం సిటీ బ్యూరో:**

ఉప్పల్ స్వరూప్ నగర్‌కు చెందిన సుదర్శనం దశదిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఆమెతో పాటు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. వీరంతా సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## జిమ్నాస్టిక్స్‌లో శ్రీ సాయి రామ్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**వాస్తవ దర్పణం సిటీ బ్యూరో:**

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో జరిగిన 'ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026'లో బంజారాహిల్స్ శ్రీ సాయి రామ్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. శ్రీవిద్య (10వ తరగతి) ఫ్లోర్ విభాగంలో బంగారు పతకం, ఏరోబిక్, బీమ్ విభాగాల్లో కాంస్య పతకాలు సాధించింది. అలాగే పి. ప్రజ్వల్ కుమార్ ఫ్లోర్‌లో బంగారు పతకం, ఏరోబిక్, వాల్ట్ విభాగాల్లో కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. ఈ విజేతలను కుంచెట్టి ఖేల్ క్షేత్ర వ్యవస్థాపకులు కుంచెట్టి మహేశ్వర్, సీనియర్ కోచ్ స్వర్ణలత, తెలంగాణ జిమ్నాస్టిక్ అసోసియేషన్ సెక్రటరీ విజయపాల్ రెడ్డి, కోచ్ బ్రహ్మానంద ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.





## కేటీఆర్ నగర్ లో పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి

- అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం
- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో:**

అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని కెటీఆర్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. గురువారం ఉప్పల్ డివిజన్లోని కేటీఆర్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డిని కోరగా.. రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కేటీఆర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్, ఏ ఈ రాజ్ కుమార్,కేటీఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, నరసింహా,కాంతారావు, తిక్క రెడ్డి, వాళ్ళపు శ్రీకాంత్, యాదవ్, ఉపేందర్ రెడ్డి, సందీప్, భాస్కర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, నరసింహ ప్రసాద్, జగన్, పవన్, ఎండి నజీర్, హర్ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రనగర్ సీసీ రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

**వాస్తవ దర్పణం, రామంతపూర్:**

రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ వివిఎంహెచ్ స్కూల్ లైన్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రామంతపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏఈ శ్వేత, హెచ్‌ఎండబ్ల్యూఎస్ సూపర్వైజర్ జంగయ్య, మహేందర్, బీజేపీ నాయకులు కొండ కృష్ణమూర్తి, సంకూరి కుమారస్వామి, శీలం సోమశేఖర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాబురావు పాల్గొన్నారు.






## యాదగిరి గుట్ట మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో:**

యాదగిరి గుట్ట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆలేరు, యాదగిరి గుట్ట ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు బలమైన వ్యూహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగడి మహేందర్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అంబర్ పేట అలీకేఫ్- ఉప్పల్ నల్ల చెరువు వరకు రహదారి: ఎంపిఆర్

- రూ.160 కోట్లతో లింక్ రోడ్ నిర్మాణం
- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం

సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి* అంబర్ పేట అలీకేఫ్ ఉప్పల్ నల్ల చెరువు వరకు వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ మరో రహదారిని ఏర్పాటు చేయనున్నారు. రూ.160 కోట్ల అంచనా వ్యయంతో పేస్1 కింద పటేల్ నగర్ ఎస్టీపీ, డీ మార్ట్ మీదుగా ఉప్పల్ నల్ల చెరువు వరకు ఈ లింక్ రోడ్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు.జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలుపగా.. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. భారీ బడ్జెట్‌తో ఈ రహదారి ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డిగారికి ఇతర ప్రభుత్వ పెద్దలకు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.



వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక
www.vastavadarpanam.com
శుక్రవారం 30.01.2026




# మునగాకు పప్పు ఇలా చేసి తింటే ఆరోగ్యం..

ఆరోగ్యంగా ఉండాలని ఎవరు మాత్రం కోరుకోరు. అలా ఆరోగ్యం కోరుకునేవారు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో పప్పు మన శరీరానికి కావలసిన ప్రోటీన్ ను అందిస్తుంది. ఇక పప్పు తో పాటు మునగాకును కలిపి మునగాకు పప్పు వండుకుని తింటే వంద రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ప్రస్తుతం మనం రుచికరమైన, ఆరోగ్యాన్ని ఇచ్చే మునగాకు పప్పును ఏ విధంగా తయారు చేయాలో తెలుసుకుందాం.

**మునగాకు పప్పు తయారీ కి కావలసిన పదార్థాలు**

**కందిపప్పు 1 కప్పు, మునగాకు 2 కప్పులు (శుభ్రంగా కడిగి తరిగినవి)**
**ఉల్లి 1 (సన్నగా తరిగినది)**
**పచ్చిమిర్చి 2.. టమాట 1 (ఇష్టం ఉంటేనే)**
**వెల్లుల్లి 56 రెబ్బలు**
**చింతపండు ఉసిరికాయంత**
**పసుపు ½ టీస్పూన్**
**కారం రుచికి తగినంత**
**ఉప్పు తగినంత**
**నూనె 2 టేబుల్ స్పూన్లు**
**ఆవాలు ½ టీస్పూన్**
**జీలకర్ర ½ టీస్పూన్**
**ఎండు మిర్చి 12**
**కరివేపాకు కొద్దిగా**
**ఇంగువ చిటికెడు**

**తయారీ విధానం**

కుక్కర్లో కందిపప్పు , తుంచి శుభ్రంగా కడుక్కున్న మునగాకును, కట్ చేసుకున్న టమాటా ముక్కలను, కొద్దిగా చింతపండును వేసి స్టవ్ వెలిగించి మూడు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, కుక్కర్ విజిల్ వదిలే వరకు ఉండి పప్పును మెత్తగా మెదుపుకోవాలి. ఆ తర్వాత అందులో ఉప్పు, కారం, పసుపు వేసి కలిపి, మళ్లీ స్టవ్ వెలిగించి స్టవ్ పైన పెట్టాలి.
స్మోకీ ఫ్లేవర్ వంకాయ బజ్జి పచ్చడి.. ఇలా చేస్తే మాములుగా ఉండదు!
ఇలా చేస్తే మునగాకు పప్పు సూపర్
ఒక పాన్లో రెండు టేబుల్ స్పూన్ల నూనె, రెండు ఎండు మిరపకాయలు, పోపుగింజలు వేసి, ఆపై అందులో కచ్చాపచ్చాగా దంచుకున్న వెల్లుల్లి రెబ్బలను వేసి, తర్వాత కరివేపాకు, కాస్త ఇంగువ వేసి పోపును పప్పులో కలపాలి. పప్పు కొద్దిగా పోపుతో కలిసి ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే రుచికరమైన మునగాకు పప్పు రెడీ అయింది. ఈ పప్పును మనం అన్నంతో కానీ, చపాతీతో కానీ, జొన్న రొట్టెతో కాని కలిపి తింటే చాలా బాగుంటుంది.

# మానసిక సమస్యలు మహిళల్లోనే అధికం..!

**'మనసే అందాల బృందావనం' అనేది కవి మాట.అయితే ఆ బృందావన అందాలు, ప్రశాంతతకు చాలామంది మహిళలు దూరం అవుతున్నారు. వ్యక్తిగత సమస్యల నుంచి పని ప్రదేశాలలో ఒత్తిడి వరకు.... రకరకాల కారణాలు మహిళల్లో మానసిక సమస్యలకు కారణం అవుతున్నాయి.**



- మన దేశంలో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా డిప్రెషన్‌తో బాధ పడుతున్నారు. దాదాపు 40 శాతం మంది మహిళలు కుంగుబాటు (డిప్రెషన్) సమస్యను ఎదుర్కొంటున్నారు.
- భారతదేశంలో 1.3 మిలియన్‌ల మంది మహిళలపై సర్వే నిర్వహించి, వారి మానసిక ఆరోగ్య సమస్యలపై 'అన్వీలింగ్ ది సైలెంట్ స్ట్రగుల్' పేరుతో ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ నివేదిక విడుదల చేసింది.
- 47 శాతం మంది మహిళలు నిద్రలేమితో బాధపడుతున్నారు. నిద్రలేమి వారి ఐక్యూని, జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తోంది.
- నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం...కార్పొరేట్ రంగంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులలో 42 శాతం మందిలో కుంగుబాటు, ఆందోళన లక్షణాలు కనిపించాయి.
- 80 శాతం మంది మహిళలు ప్రసూతి సెలవులు, కెరీర్ పురోగతికి సంబంధించి వివక్ష ఎదుర్కొంటున్నారు.
- దాదాపు 38 శాతం మంది మహిళలు కెరీర్, ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన విషయాలలో ఆందోళన చెందుతున్నారు.
- ఆహార సంబంధిత రుగ్మతలు కేసులలో 63.3 శాతం మహిళలు ఉండగా, 36.7 శాతం మంది పురుషులు ఉన్నారు.
- భారతదేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళలలో 18-38 సంవత్సరాల వయసు వారు ఉంటున్నారు.
- 'గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్' నివేదిక ప్రకారం నిరాశ, నిస్పృహలకు సంబంధించిన రుగ్మతలు 29.8 శాతం, ఆందోళనకు సంబంధించిన రుగ్మతలు 27.9 శాతం పెరిగాయి.

# బ్రౌన్ రైస్ Vs రెడ్ రైస్ ఆరోగ్యానికి ఏది మంచిది..!?

ప్రస్తుతం తెల్ల అన్నం వినియోగం తగ్గింది. ఈ స్థానంలో చాలా మంది బ్రౌన్ రైస్ తింటున్నారు. బ్రౌన్ రైస్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. బ్రౌన రైస్ తో పాటుగా రెడ్ రైస్ కూడా వినియోగంలోకి వచ్చింది. ఈ రైస్ కూడా ఆరోగ్య పరంగా అనేక లాభాలను అందిస్తుంది. బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్ లోనూ అనేక పోషకాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో దేన్ని తినాలి.. ఎవరికి ఏ రైస్ మంచిది అనే సందేహం చాలా మందిలో ఉంది. ఈ రెండు రైస్ లో ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి.. ఎవరికి ఏది మంచిదో నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.



బ్రౌన్ రైస్, రెడ్ రైస్ రెండింటిలోనూ ఫైబర్ ఉంటుంది. కానీ రెడ్ రైస్‌లో ఇది కాస్త ఎక్కువ మోతా దులో ఉంటుంది. అలాగే గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ బ్రౌన్ రైస్ కన్నా రెడ్ రైస్‌కే తక్కువగా ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారికి బ్రౌన్ రైస్ కన్నా రెడ్ రైస్ ఎక్కువ మేలు చేస్తుంది. కాబట్టి ఈ విషయంలోనూ రెడ్ రైస్ కు ప్రాధాన్యత ఇస్తారు. బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇక ఈ రెండింటిలోనూ మెగ్నిషియం, ఫాస్ఫరస్ సమానంగానే ఉంటాయి.

కానీ ఐరన్, జింక్ వంటి పోషకాలు మాత్రం రెడ్ రైస్‌లోనే అధికంగా ఉంటాయి. కనుక ఈ రెండు రకాల రైస్‌లలోనూ రెడ్ రైస్‌ను క్లియర్ విన్నర్ అని చెప్పవచ్చు.

పోషకాల విషయానికి వస్తే రెడ్ రైస్‌లోనే అధికంగా ఉంటాయి. కాబట్టి బ్రౌన్ రైస్‌ను తింటున్నవారు ఈ రైస్‌ను తింటే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ రైస్‌ను తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రెడ్ రైస్‌ను తినడం వల్ల అధిక మొత్తంలో ఐరన్‌ను పొందవచ్చు. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది

ఇక రెడ్ రైస్‌ను తింటే మెగ్నిషియం అధికంగా లభిస్తుంది. ఇది రక్త నాళాలను వెడల్పు చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ రైస్ ఎంతో మేలు చేస్తుంది. అలాగే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

రెడ్ రైస్‌ను తినడం వల్ల క్యాల్షియం అధికంగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ రైస్‌లోని మెగ్నిషియం కండరాల నొప్పులను తగ్గిస్తుంది. దీని వల్ల రాత్రి పూట నిద్రలో కాలి పిక్క లు పట్టుకుపోవడం కూడా తగ్గుతుంది. రెడ్ రైస్‌ను తింటుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ రైస్‌లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా రెడ్ రైస్ వల్ల మనకు అనేక లాభాలు ఉంటాయి. కనుక బ్రౌన్ రైస్ తింటున్నవారు ఈ రైస్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోండి. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చు. తెల్ల అన్నం తగ్గించి బ్రౌన్ రైస్ తీసుకుంటున్న వారు తరచూ ఈ తరహా రెడ్ రైస్ తీసుకోవటం ద్వారా ఆరోగ్య కరంగా ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు.



# 5 నిమిషాల్లో అద్దిరిపోయే 'ఫ్రైడ్ రైస్'..

## ఈజీగా ఇలా చేసుకోండి..

ఈ రోజుల్లో చాలామంది ఈజీ ఫుడ్ కు అలవాటు పడ్డారు. ఉరుకులు పరుగుల జీవితం కారణంగా ఏదైనా ఫాస్ట్ గా చేసుకునే విధానానికి అలవాటు పడ్డారు. ముఖ్యంగా బ్యాచిలర్స్ కు వంట చేసుకునే సమయం ఉండదు. అలాంటి వారి కోసం కేవలం ఐదు నిమిషాల్లోనే రెడీ అయ్యే ఫ్రైడ్ రైస్ రెసిపీ ఉంది. పూదీనా కాంబోలో ఈ రైస్ ను చేసుకుంటే సూపర్ టేస్టీగా ఉంటుంది. ఈజీగా ఎక్కువ పదార్థాలు లేకుండా ఈ ఫ్రైడ్ రైస్ ను తయారు చేసుకోవచ్చు.
మరి అద్దిరిపోయే ఫ్రైడ్ రైస్ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. రెండు కప్పులు అన్నం, 50 గ్రాముల పనీర్, కొద్దిగా అల్లం ముక్క, మూడు వెల్లుల్లి రెబ్బలు, ఉప్పు తగినంత, ఉల్లిపాయ ఒకటి, మూడు పచ్చిమిర్చి, పసుపు కొద్దిగా, దాల్చిన చెక్క, కొత్తిమీర తరుగు, లవంగాలు రెండు, ఒక బిర్యానీ ఆకు, మిరియాల పొడి, ధనియాల పొడి కొద్దిగా, పూదీనా కొద్దిగా, మూడు టేబుల్ స్పూన్ ల నూనె, నిమ్మరసం కొద్దిగా తీసుకోవాలి.
ఫ్రైడ్ రైస్ తయారీ విధానం చూస్తే.. ముందుగా ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పనీర్ ను ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి, పుదీనా, కొత్తిమీర రోటిలో వేసి కచ్చాపచ్చాగా నూరుకోవాలి. ఆ ముద్దను పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో నూనె వేసుకోవాలి. బిర్యానీ ఆకు, లవంగాలు, దాల్చిన చెక్క వేసుకుని ఫ్రై చేసుకోవాలి. ఇప్పుడు కట్ చేసి పెట్టుకున్న ఉల్లిపాయ, మిర్చి ముక్కలను దోరగా ఫ్రై చేసుకోవాలి.
ఇప్పుడు అందులోనే పసుపు, అల్లం ముద్ద, ధనియాల పొడి, మిరియాల పొడిని కలుపుకోవాలి. అల్లం పచ్చివాసన పోయేంత వరకూ వేయించుకోవాలి. ఇప్పుడు అందులో కట్ చేసిన పనీర్ ముక్కలను కలుపుకోవాలి. ఆ తర్వాత నాలుగైదు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఇవి ఫ్రై చేసుకున్నాక ఇందులో అన్నం వేయాలి. అన్నీ కలిసేలా మిక్సింగ్ చేసుకోవాలి. అలా సిమ్ లో పెట్టి నిమ్మరసం కలిపి దింపేస్తే సరిపోతుంది. సూపర్ టేస్టీ ఫ్రైడ్ రైస్ రెడీ..


వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక



# గోల్డ్‌లోన్‌కు డిమాండ్

బంగారం ధరలు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరుగుతుండడం.. వాటి తనఖా రుణాల మార్కెట్ విస్తరణకు అనుకూలిస్తోంది. 2025 నవంబర్ నాటికి రెండేళ్లలో పసిడి రుణాలు రెట్టింపై రూ.15.6 లక్షల కోట్లకు చేరాయి. 2025 నవంబర్ నాటికి ఏడాది కాలంలో బంగారం తనఖా రుణాలు 42 శాతం పెరిగాయి. 2024 నవంబర్ నాటికి ఏడాది కాలంలో పెరుగుదల 39 శాతంగా ఉంది. దీంతో 2023 నాటికి రుణాల మొత్తం రూ.7.9 లక్షల కోట్లుగా ఉంటే, 2025 నవంబర్ చివరికి రూ.15.6 లక్షల కోట్లకు వృద్ధి చెందింది. మొత్తం రిటైల్ రుణాల్లో పసిడి రుణాల వాటా 9.7 శాతానికి చేరింది. ఏడాది క్రితం ఇది 8.1 శాతంగా ఉంది. ఈ వివరాలను క్రెడిట్ బ్యూరో సంస్థ క్రిఫ్ హైమార్క్ విడుదల చేసింది. పసిడి రుణాల్లో రూ.2.5 లక్షలకు మించినవి మొత్తం రుణాల్లో సగం మేర ఉన్నాయి. 2023 మార్చి నాటికి ఇవి 36.4 శాతంగా ఉన్నాయి. 36 శాతం రుణాలు పురుషులు తీసుకున్నవే. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జారీ అయిన బంగారం రుణాలు, వాటి విలువ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి 8 నెలల్లోనే అధిగమించడం గమనార్హం.

# వెకేషన్స్ కోసం ఏపీలో కేరళ తరహాలో హౌస్ బోట్లు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగంపైన బాగా ఫోకస్ చేస్తుంది. ఏపీలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం కోసం అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటున్న ప్రభుత్వం, సందర్భం ఏదైనా సరే వేడుకలతో ఇతర రాష్ట్రాల, విదేశాల ప్రజలకు స్వాగతం పలుకుతుంది. విజయవాడ ఉత్సవ్, విశాఖ ఉత్సవ్ అంటూ అవకాశాన్ని బట్టి ఉత్సవాలు జరుపుతోంది. ఏపీలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోంది.

**ఏపీలో హౌస్ బోట్లు**

ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టూరిజంను మరింత మెరుగుపరచడం కోసం కేరళ తరహాలో హౌస్ బోట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కృష్ణ, గోదావరి వంటి నదులు ప్రవహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అనేక పర్యాటక ప్రాంతాలలో నదులు, రిజర్వాయర్లలో హౌస్ బోట్లను ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇక దీని కోసం ప్రైవేట్ ఆపరేటర్లు ఆసక్తి చూపుతుండగా వారికి అనుమతులను కూడా ఇచ్చింది.

**మొత్తం 8 పర్యాటక ప్రాంతాలలో హౌస్ బోట్లు**

కేరళ తరహాలో ఈ హౌస్ బోట్లు త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా రాజమండ్రి సరస్వతి ఘాట్, పుష్కర ఘాట్, సూర్యలంక భవాని ద్వీపం, కడప గండికోట, అనకాపల్లి జిల్లా కొండకాకర్ల సరస్సు, విశాఖ గంభీరం, అల్లూరి జిల్లా తాజంగి రిజర్వాయర్లలో హౌస్ హలో బోట్లను నిర్వహించడానికి అనుమతులు లభించాయి.

**విజయవాడలో ప్రారంభం అయిన హౌస్ బోట్లు**

మొత్తం పది కోట్ల రూపాయల పెట్టుబడులతో పలు ప్రైవేట్ సంస్థలు ఇక్కడ సింగిల్ మరియు డబల్ బెడ్ రూమ్ హౌస్ బోట్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబు ఇటీవల విజయవాడలోని భవాని ద్వీపంలో హౌస్ బోట్లను ప్రారంభించగా, అవి ఇంకా బుకింగ్ లు మొదలు కాలేదు. విజయవాడలో రెండు హౌస్ బోట్ లతోపాటు, రొమాంటిక్ ఫ్లోట్ మరియు డైన్ బోట్లను కూడా ఏర్పాటు చేశారు.

**హౌస్ బోట్లతో పాటు మౌలిక సదుపాయాల కల్పన**

ఒక్కో హౌస్ బోట్ లో ఆరుగురు హాయిగా విహరించేలాగా ఏర్పాట్లు చేశారు. ఈ హౌస్ బోట్ లకు కావలసిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుంది. పెళ్లిరోజులు, పుట్టినరోజులు, ఫ్యామిలీ లంచ్ మరియు డిన్నర్లు జరుపుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించిన డైన్ బోట్లు, రొమాంటిక్ ఫ్లోట్ లు ఉపయోగపడతాయి. హౌస్ బోట్లు ఏర్పాటు చేసిన ప్రతిచోట కంట్రోల్ రూమ్ లను కూడా ఏర్పాటు చేసి, అధికారులు బోట్లను నిరంతరం తనిఖీ నిర్వహిస్తారు.

**హౌస్ బోట్ల కోసం కేరళ అవసరం లేదు ఏపీ చాలు**

వరద సమయంలో పర్యాటకులను అనుమతించకుండా కూడా పక్కగా ప్లాన్స్ ను రూపొందిస్తున్నారు. ఏది ఏమైనా ఇకపైన హౌస్ బోట్లలో విహరించాలి అనుకుంటే కేరళ వెళ్లాల్సిన అవసరం లేదు, ఏపీలోనే అటువంటి సదుపాయాలను కల్పిస్తుంది చంద్రబాబు సర్కార్.



# ఘోర విమాన ప్రమాదం.. 15 మంది దుర్మరణం

కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. కుకుటా నుంచి బయలుదేరిన సటేనా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బీచ్‌క్రాఫ్ట్ 1900 విమానం, వెనిజులా సరిహద్దు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న మొత్తం 15 మంది(13 మంది ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది) మరణించినట్లు ప్రభుత్వ రంగ విమానాయాన సంస్థ సటేనా ధ్రువీకరించింది.

**అసలేం జరిగిందంటే?**

సటేనా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బీచ్‌క్రాఫ్ట్ 1900 విమానం బుధవారం ఉదయం కుకూటా నగరం నుంచి బయలుదేరింది. వెనిజులా సరిహద్దుకు సమీపంలోని ఒకాన్యా నగరంలో మధ్యాహ్నం 12:05 గంటలకు ఇది ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే ల్యాండింగ్‌కు కేవలం 11 నిమిషాల ముందు విమానం నుంచి సిగ్నల్ కట్ అయ్యిందని అధికారులు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టగా, ఒకాన్యా సమీపంలోని ఎత్తైన పర్వత ప్రాంతంలో విమానం శిథిలాలను గుర్తించారు. ఈ ప్రాంతం కొలంబియాలోని తిరుగుబాటు గ్రూపుల నియంత్రణలో ఉండటంతో సహాయక చర్యలు సవాలుగా మారాయి.

**ప్రముఖుల మృతి**

మరణించిన వారిలో కొలంబియాకు చెందిన ఇద్దరు కీలక రాజకీయ నేతలు ఉన్నట్లు అధికారిక జాబితా ద్వారా తెలిసింది. కొలంబియా పార్లమెంట్ సభ్యుడైన డియోజెనెస్ క్వింటెరో అమాయ ఈ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అంతర్గత యుద్ధ బాధితుల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 16 మంది ఎంపీలలో ఈయన ఒకరు.త్వరలో జరగనున్న నేషనల్ కాంగ్రెస్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేస్తున్న కార్లోస్ సాల్సెడో కూడా ఈ ప్రమాదంలో మరణించారు.

**స్పందించిన కొలంబియా అధ్యక్షుడు**

ఈ ప్రమాదంపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ వేదికగా తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలిచివేస్తున్నాయి" అని ఆయన రాశారు. నార్త్ శాంటాండర్ గవర్నర్ విలియం విల్లామిజార్ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు ఏడు మృతదేహాలను వెలికితీశారు. మృతుల బంధువుల కోసం ప్రత్యేక హాట్‌లైన్‌ను ఏర్పాటు చేసినట్లు విమానయాన సంస్థ తెలిపింది.



# వందే భారత్ మెనూలో అదిరిపోయే మార్పులు

హౌరా(పశ్చిమ బెంగాల్) గౌహతి(అస్సాం) మధ్య నూతనంగా ప్రారంభమైన వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌లో మాంసాహార భోజనాన్ని అందించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. గతంలో ఈ రైలులో కేవలం శాకాహార భోజనం మాత్రమే అందుబాటులో ఉండటంతో, ప్రయాణికుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. అలాగే ఈ రైలులో ఆహార ఎంపికలపై రాజకీయంగానూ చర్చలు జరిగాయి.దేశంలోనే మొట్ట మొదటిది ఈ స్లీపర్ వెర్షన్ వందే భారత్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026,జనవరి 17, ప్రారంభించారు. ఈ రైలు జనవరి 22న కామాఖ్య నుండి, మర్నాడు హౌరా నుండి తన రాకపోకల కార్యకలాపాలను ప్రారంభించింది. కాగా పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రాలను అనుసంధానించే ఈ సుదీర్ఘ రాత్రి ప్రయాణ రైలులో కేవలం శాకాహారం మాత్రమే అందించడం సరికాదని ప్రయాణికులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ రైలులో ప్రయాణించేవారు తమ రోజువారీ ఆహారంలో మాంసం, చేపలకు ప్రాధాన్యత ఇస్తారని ప్రయాణికులు తెలిపారు.అందుకే 'వందేభారత్ స్లీపర్' మెనూలో నాన్‌వెజ్ ఆప్షన్లను కూడా చేర్చాలని పలువురు ప్రయాణికులు రైల్వే శాఖను కోరారు. రాత్రి పూట ప్రయాణించే రైలు కావడంతో ఆహార ఎంపికల్లో వైవిధ్యం ఉండాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు. ప్రయాణికుల వినతిని స్వీకరించిన కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ ఇటీవల రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చలు జరిపారు. అనంతరం వందే భారత్ స్లీపర్ క్యాటరింగ్ సర్వీసుల్లో మాంసాహారాన్ని తప్పనిసరిగా చేరుస్తున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. వారం రోజుల్లో ఈ రైల్లో నాన్ వెజ్ అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు వెల్లడించారు. కామాఖ్య నుండి బయలుదేరే ఈ రైలులో అటే అస్సామీ వంటకాలు, హౌరా నుండి బయలుదేరే ఈ రైలులో బెంగాలీ వంటకాలు ప్రయాణికులకు అందించనున్నారు.

# చాట్‌జీపీటీలో అమెరికా ప్రభుత్వ రహస్యాలు..

అమెరికా ప్రభుత్వ నెట్‌వర్క్‌లను విదేశీ హ్యాకర్ల నుంచి రక్షించాల్సిన బాధ్యత కలిగిన ఓ ఉన్నతాధికారి.. స్వయంగా భద్రతా నిబంధనలు ఉల్లంఘించడం ఇప్పుడు అగ్రరాజ్య రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. తెలుగు మూలాలున్న మధు గొట్టుముక్కల ప్రస్తుతం అమెరికా సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ (CISA) తాత్కాలిక డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన చేసిన ఈ పొరపాటు అమెరికా భద్రతా వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. చాట్ జీపీటీలో ప్రభుత్వ రహస్యాలు అప్‌లోడ్ గతేడాది వేసవిలో బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే మధు గొట్టుముక్కల ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని సున్నితమైన కాంట్రాక్టింగ్ పత్రాలను చాట్ జీపీటీ పబ్లిక్ వెర్షన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వ కంప్యూటర్ల నుంచి సమాచారం బయటకు వెళ్లకుండా ఆపే ఆటోమేటెడ్ సెక్యూరిటీ అలారమ్స్ ఈ చర్యతో ఒక్కసారిగా మోగాయి. ఆగస్టు మొదటి వారంలోనే ఇలాంటి హెచ్చరికలు పదేపదే వచ్చినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**ప్రత్యేక అనుమతి తీసుకుని మరీ ఉల్లంఘన**

అసలు వివాదం ఎక్కడ మొదలైందంటే.. ఆ సమయంలో హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ ఉద్యోగులెవరూ చాట్ జీపీటీ వాడకూడదని నిషేధం ఉంది. కానీ మధు గొట్టుముక్కల తన అధికారంతో ఐటీ విభాగంపై ఒత్తిడి తెచ్చి, తన కోసం ప్రత్యేకంగా అనుమతి పొందారు. "ఆయన బలవంతంగా అనుమతి తీసుకున్నారు, ఆపై దాన్ని దుర్వినియోగం చేశారు" అని ఓ ఉన్నతాధికారి వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. చాట్ జీపీటీలో అప్‌లోడ్ చేసే ఏ డేటా అయినా ఓపెన్ ఏఐ సర్వర్లలో నిక్షిప్తమై, ఇతర వినియోగదారులకు సమాధానాలు ఇచ్చేందుకు వాడబడే అవకాశం ఉంటుంది.

**'పాలిగ్రాఫ్' పరీక్షలో విఫలం?**

మధు గొట్టుముక్కల చుట్టూ ఉన్న వివాదం కేవలం చాట్ జీపీటీతో ఆగలేదు. అత్యంత రహస్యమైన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పొందేందుకు ఆయన ఒక కౌంటర్ ఇంటెలిజెన్స్ పాలిగ్రాఫ్ (అబద్ధాల గుర్తింపు పరీక్ష) ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే ఈ పరీక్షలో ఆయన విఫలమైనట్లు 'పొలిటికో' కథనం వెల్లడించింది. ఈ విషయం బయటకు వచ్చిన తర్వాత ఆ పరీక్షను నిర్వహించిన ఆరుగురు కెరీర్ ఉద్యోగులను ఆయన సెలవుపై పంపడం మరింత వివాదాస్పదమైంది. దీనిపై కాంగ్రెస్ విచారణలో ప్రశ్నించగా.. "తాను విఫలమయ్యాననే వాదనను అంగీకరించను" అంటూ ఆయన దాటవేశారు.

**ఎవరీ మధు గొట్టుముక్కల?**

ఆంధ్రప్రదేశ్ మూలాలున్న మధు గొట్టుముక్కల సుమారు 24 ఏళ్ల ఐటీ అనుభవం ఉన్న నిపుణుడు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి రాజకీయ నియామకం పొందిన వారిలో ఈయన ఒకరు. ఆయన ఆంధ్ర యూనివర్సిటీలో బీఈ, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఎంఎస్, యూనివర్సిటీ ఆఫ్ డల్లాస్‌లో ఎంబీఏ చేశారు. డకోటా స్టేట్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పొందారు. రష్యా, చైనా వంటి దేశాల నుంచి ఎదురయ్యే సైబర్ దాడుల నుండి అమెరికా ఫెడరల్ నెట్‌వర్క్‌లను రక్షించడం ఈయన ప్రధాన విధి.




**ఇప్పుడు ఎదురవుతున్న పరిణామాలు**

మధు గొట్టుముక్కల అప్‌లోడ్ చేసిన పత్రాలు 'క్లాసిఫైడ్' (అత్యంత రహస్యం) కానప్పటికీ, అవి 'For Official Use Only' (అధికారిక వినియోగానికి మాత్రమే) అని గుర్తించబడినవి. వీటి లీకేజీ వల్ల దేశ భద్రతకు ఏమైనా నష్టం జరిగిందా అనే కోణంలో హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అంతర్గత దర్యాప్తు చేపట్టింది. విచారణలో తప్పు తేలితే ఆయన సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు కావడంతో పాటు పదవి నుంచి తొలగించే అవకాశం కూడా ఉంది.

# అజిత్ పవార్ ఫ్లైట్ కాక్ పిట్ లో చివరి మాటలివే..

నిన్న మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను, ప్రమాదానికి ముందు చివరి నిమిషాల్లో ఏం జరిగిందో కేంద్రం ఇప్పటికే బయటపెట్టింది. అయితే ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన డీజీసీఏ (DGCA) తాజాగా మరికొన్ని విషయాల్ని వెల్లడించింది. ఇందులో విమాన ప్రమాదానికి కొన్ని నిమిషాల ముందు కాక్ పిట్ లో చివరి మాటలు ఉన్నాయి.అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి ఎయిర్ పోర్టుకు చేరుకున్న తర్వాత



అక్కడ దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంది. దీంతో ఏటీసీ సాయంతో విమానం ల్యాండింగ్ కు పైలట్లు ప్రయత్నించారు. ఈ సమయంలోనే పొగమంచు పరిస్థితుల్లో విమానం ల్యాండ్ కావాలా వద్దా అనే నిర్ణయాన్ని పైలట్లకే ఏటీసీ వదిలేసింది. దీంతో పైలట్లు కాసేపు విమానాన్ని చక్కర్లు కొట్టించిన తర్వాత ఫర్వాలేదనుకుని కిందకు దిగే ప్రయత్నం చేసే సమయంలో పరిస్థితి తలకిందులైంది. దీంతో విమానం కుప్పకూలడంతో పాటు అందులో ప్రయాణిస్తున్న వారంతా చనిపోయారు.సరిగ్గా ఈ సమయంలోనే కాక్ పిట్ లో వినిపించిన సంభాషణను ఫ్లైట్ రికార్డర్ గా చెప్పే బ్లాక్ బాక్స్ లో పైలట్ల మాటలు రికార్డ్ అయ్యాయి. ఇందులో వీరు విమానాన్ని ల్యాండింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చిన తర్వాత కిందకు దింపుతున్న సమయంలో ఒక్కసారిగా పరిస్థితి మారిపోవడంతో ఓ షిట్ అంటూ గట్టిగా అరిచారు. ఆ తర్వాత విమానం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇక చావు తప్పదని తేలిపోవడంతో వారు ఆ వ్యాఖ్య చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి రికార్డర్ లో నమోదైన సంభాషణ ఇది మాత్రమేనని తెలుస్తోంది. అంటే అంతకు ముందు పరిస్థితి బాగానే ఉన్నట్లు సమాచారం.

వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక
www.vasthavadarpanam.com
శుక్రవారం 30.01.2026



# ఆమె ప్రెజెన్స్ పవర్‌ఫుల్



'ఆకాశంలో ఒక తార' సినిమాలో భాగమయ్యారు హీరోయిన్ శ్రుతీహాసన్. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తున్నారు. పవన్ సాధినేని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. కాగా, జనవరి 28న శ్రుతీహాసన్ బర్త్ డే. ఈ సందర్భంగా 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో శ్రుతీహాసన్ నటిస్తున్న విషయాన్ని వెల్లడించి, ఈ సినిమా నుంచి ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. "ఈ సినిమా కథలో ఓ కీలక మలుపుకు కారణమైన పాత్రలో శ్రుతీహాసన్ నటిస్తున్నారు. ఆమె ప్రెజెన్స్ పవర్‌ఫుల్‌గా ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. తెలుగు, మలయాళ తమిళ, హిందీ భాషల్లో ఈ వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్.

Printed and Published by Editor MD ZAKRIA, on behalf of QSS PUBLICATION(Owner: Abdul Sattar), Printed at New Bharath Printers, Main Road, Ramanthapur, Hyderabad-13. Published at Indira Nagar, Ramanthapur, Hyderabad-500013. RNI NO : APTEL/2013/54511.